batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

15 అక్టోబర్ 2026
గురువారం

## సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుందాం!

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కే తారక రామారావు

తెలంగాణ సిరుల గని సింగరేణి ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవటికరణ చేసే కుట్రలను తిప్పి కొడుతాం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు నిచ్చారు.

– గోదావరి ఖని, బతుకమ్మ



2 లో



# పెరిగిన విద్యుత్ డిమాండ్

## విద్యుత్ వినియోగం పెరిగినా నిరంతర సరఫరా

- రైతులకు ఇబ్బంది కలుగకుండా విద్యుత్ సరఫరా
- గృహ, వాణిజ్య అవసరాల డిమాండ్ మేరకు కరెంట్ సరఫరా
- నిజామాబాద్ సర్కిల్ లో డిమాండ్ కు అనుగుణంగా పవర్ సప్లయ్

ఈ సీజన్ లో వర్షాలు కురియక ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం ఏర్పడిన విషయం తెలిసిందే. దానితో ఎండలు ముందే దంచికొడుతున్నాయి. చలికాలం ప్రవేశించిన ఇప్పటికి ఉక్కపోతలతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. వానలు ఊరించి ఊసురుమనిపించడంతో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. గతంలో ఎన్నడు లేని విధంగా సెప్టెంబర్ లోనూ విద్యుత్ వినియోగం పెరుగడం ఆందోళన కలిగించింది. భూగర్భ జలాలు తగ్గడం, పంటలను కాపాడుకునేందుకు రైతులు బోరుబావుల వైపు చూడడంతో విద్యుత్ రంగంపై అదనపు ఒత్తిడి పెరిగింది.

– నిజామాబాద్, బతుకమ్మ

2



2 లో

### ఎఫ్ సిఆర్ఏ సంయుక్త పార్లమెంటరీ కమిటీ

## సమావేశంలో ఎంపీ అర్వింద్

న్యూఢిల్లీలో అక్టోబర్ 12, 13 తేదీల్లో జరిగిన విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్ సిఆర్ఏ) సవరణ బిల్లుపై ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో, అలాగే అక్టోబర్ 14న జరిగిన వాణిజ్య కమిటీ సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి పాల్గొన్నారు. ఎఫ్ సిఆర్ఏ సవరణ బిల్లుపై సవరణ బిల్లును సమగ్రంగా పరిశీలించేందుకు ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో విదేశీ విరాళాల నియంత్రణ, వాటి వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం, చట్టపరమైన నిబంధనల అమలు వంటి కీలక అంశాలపై చర్చ జరిగింది. అక్టోబర్ 12, 13 తేదీల్లో జరిగిన సమావేశాల్లో వివిధ మత, సామాజిక, సేవా సంస్థల ప్రతినిధులు, చార్టర్డ్ అకౌంటెంట్లు, న్యాయ నిపుణులు, విద్యాసంస్థల ప్రతినిధుల నుంచి బిల్లుపై అభిప్రాయాలు, సూచనలను కమిటీ స్వీకరించింది.

– న్యూఢిల్లీ, బతుకమ్మ

### పారిశ్రామిక ప్రగతిలో

## యువత, మహిళలకు ప్రాధాన్యం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





2 లో

తెలంగాణ రైజింగ్ 2047 లో నిర్దేశించిన ప్రణాళికలోని పెరి అర్బన్ రీజియన్‌లో స్టార్టప్‌లు, ఇతర పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో యువ పారిశ్రామికవేత్తలు ఈ అద్భుతమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్స్‌లో బుధవారం నిర్వహించిన సమాఖ్య గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడి ్డ ప్రసంగించారు. కొత్త తరాన్ని అభివృద్ధివైపు నడిపించాలన్న ఆలోచనలతో పనిచేస్తోందంటూ సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ ను ఈ సందర్భంగా అభినందించారు.

– హైదరాబాద్, బతుకమ్మ

### రూద్రూర్ తహసీల్థార్

## తారాబాయి సస్పెన్షన్

- ఇంచార్జీని నియమించినప్పటికి రుద్రూర్‌లో ప్రత్యక్షం
- మండలంలో రోడ్డుపై సిబ్బందితో తహసీల్దార్ హల్‌చల్...
- నిబంధనల ఉల్లంఘనపై చర్చ...

2



జిల్లా కలెక్టర్ నుంచి సస్పెన్షన్ ఆర్డర్ అందుకున్నా రుద్రూర్ మండల తహసీల్దార్ బి.తారాబాయి తీరు మారలేదు. నిజామాబాద్ హెడ్ క్వార్టర్స్ గా నిర్ణయించి కలెక్టర్ అనుమతి లేకుండా బయటకు వెళ్లొద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా, బుధవారం తహసీల్దార్ బహిరంగంగా వీధుల్లోకి రావడం స్థానికంగా చర్చ జరుగుతోంది. సర్ విధుల్లో అలసత్వం, 07.10.2026 నుండి అనాధికార గైర్హాజరు కారణంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆమెను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

– రుద్రూర్, బతుకమ్మ

# పెరిగిన విద్యుత్ డిమాండ్

సాధారణంగా జులై, ఆగస్టు మాసాల్లో విద్యుత్ వినియోగం తక్కువగా ఉంటుంది. ఎందుకంటే అది వర్షాకాలం కావడంతో పంటలకు సాగునీరు సాంప్రదాయబద్ధంగా సాగుతుండడంతో విద్యుత్ వినియోగం అన్నది తక్కువగా ఉ డడం సహజం. కానీ ఎల్ నినో ప్రభావంతో విద్యుత్ వినియోగం పెరిగి కొత్త డిమాండ్ పుట్టుకొచ్చింది. 2025 జులై, ఆగస్టు నెలలో విద్యుత్ వినియోగం 3.53 మిలియన్ యూనిట్ల వినియోగంపై పెరిగితే 2006లో సెప్టెంబర్ మాసంలో 53.83 అక్టోబర్ 1 నుంచి 12 వరకు 68.00 శాతానికి చేరింది. గరిష్ట విద్యుత్ డిమాండ్ పెరుగడంతో విద్యుత్ సంస్థలపై తీవ్ర ప్రభావం చూపింది. సెప్టెంబర్ మాసంపై గరిష్ట విద్యుత్ డిమాండ్ 767 మెగా వాట్లకు చేరడమే డిమాండ్ పరాకాష్ట అని చెప్పాలి. అక్టోబర్ లో రోజువారి విద్యుత్ వినియోగం 2005లో 6.38 మిలియన్ యూనిట్లు కాగా, 2006కు వచ్చే సరికి 11.25 మిలియన్ యూనిట్లకు చేరడంతో విద్యుత్ వినియోగం రెండింతలయ్యిందని గణాంకాలు చెబుతున్నాయి. వర్షాకాలం చివరిలో, చలికాలం ఆరంభంలో విద్యుత్ వినియోగం తక్కువగా ఉండే సమయం కానీ వర్షాభావ పరిస్థితుల కారణంగా ఉష్ణోగ్రతలు పెరిగి డోమెస్టిక్, కమర్షియల్ విభాగంలో ఏసీలు, కూలర్ల వినియోగం పెరిగి డిమాండ్ స్థాయిని పెంచి విద్యుత్ పంపిణీపై ఒత్తిడి పెంచాయి. దాని కారణంగానే విద్యుత్ వినియోగం పెరుగడంతో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు అధిక భారాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ సీజన్ లో విద్యుత్ వినియోగంలో డిమాండ్ కు మించి పెరుగడంతో ట్రాన్స్ ఫార్మర్ల వైఫల్యాలు పెద్ద ఎత్తున జరిగాయి. దానితో ఎన్పీడీసీఎల్ సంస్థ 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. కార్పొరేట్ కార్యాలయం నుంచి క్షేత్రస్థాయిలో సబ్ స్టేషన్ ఇంజనీర్ వరకు పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించారు. కార్పొరేట్ ఆఫీస్ నుంచే ట్రాన్స్ కో, డిస్కం సబ్ స్టేషన్ ల పని తీరును పరిశీలించడం జరిగింది. జిల్లా కేంద్రంలో మొబైల్ ట్రాన్స్ ఫార్మర్లను సిద్దంగా ఉంచి ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్ జరిగిన వెంటనే మార్పిడి నిల్వల పనితీరు పురోగతిని ఎస్ ఈ నుంచి మొదలుకుని డీఈల వరకు రోజు సమీక్ష నిర్వహించారు. ట్రాన్స్ ఫార్మర్ల వైఫల్యంతో పాటు కరెంట్ సరఫరా కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్ ను ఏర్పాటు చేసి నిరంతరం విద్యుత్ కోసం ప్రయత్నాలు చేశారు.

నిజామాబాద్ జిల్లాలో 33/11 కె.వి. సబ్ స్టేషన్లు 2, 33 కె.వి. లైన్లు 13 కిలో మీటర్ల మేరకు, 11 కె.వి. 269 కిలో మీటర్ల విద్యుత్ లైన్లు, 369 కిలో మీటర్ల ఎల్ టి లైన్లను కొత్తగా ఏర్పాటు చేశారు. 3381 డీటీఆర్ లను ఏర్పాటు చేయగా 22 పవర్ ట్రాన్స్ ఫార్మర్లను కొత్తగా కెపాసిటి బ్యాంక్ లను ఏర్పాటు చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ఒక ఫీడర్ పై ఉన్న లోడును మరో ఫీడర్ కు బదిలీ చేయడానికి 33 కె.వి. ఇంటర్ లింకింగ్ లైన్లను ఏర్పాటు చేశారు. 39 లైన్ లలో 158.58 కిలో మీటర్ల పనులను పూర్తి చేశారు. 2023 నుంచి ఇప్పటి వరకు 3381 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నారు. రియాక్టివ్ పవర్ భారాన్ని తగ్గించేందుకు పవర్ ఫ్యాక్టర్ ను పెంచేందుకు 288 కెపాసిటర్ బ్యాంక్ లను ఏర్పాటు చేశారు. అందులో 222 కెపాసిటర్ బ్యాంక్ లను సబ్ స్టేషన్ లలో 66 కెపాసిటి బ్యాంక్ లను ఫీడర్ లపై ఏర్పాటు చేశారు. 2027 విద్యుత్ అవసరాలను పరిగణలోకి తీసుకుని 4 సబ్ స్టేషన్లు, 10 పవర్ ట్రాన్స్ ఫార్మర్లు9, కొత్త 33 కేవీ ఫీడర్లు, 24 కొత్త 11 కేవీ ఫీడర్లు, 468 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు, 28 కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేశారు. దాని ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థలో మరింత బలోపేతం కావడంతో పాటు గరిష్ట డిమాండ్ సమయంలో విద్యుత్ సరఫరాను పెంచడంలో పనికి వస్తుంది.

**డిమాండ్ కు అనుగుణంగా ముందస్తు ప్రణాళిక రూపొందిస్తున్నాం : ఎస్ ఈ రాజేశ్వర్ రావు**

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ముందస్తు ప్రణాళిక ప్రకారం విద్యుత్ సరఫరా చేస్తుంది. సమర్థవంతమైన నిర్వాహణ, బలోపేతమైన పంపిణీ వ్యవస్థ ద్వారానే రైతులకు నిరంతర విద్యుత్ సరఫరాకు పని చేస్తున్నాం. ప్రజలకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నాం. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం భవిష్యత్తు అసవరాల కోసమే కొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

# సింగరేణి ప్రైవేటీకరణను అడ్డుకుందాం!




గోదావరిఖనిలో బుధవారం రాత్రి జరిగిన సింగరేణి కార్మిక గర్జన సభలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ... ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ పాలనలో సింగరేణిలో సైట్ విజిట్ సర్టిఫికెట్ల పేరుతో సుమారు రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు దీనికి సంబంధించిన ఆధారాలతో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశాము. గవర్నర్‌ను కలిసి కూడా విచారణ జరిపించాలని కోరాము కానీ ఇప్పటికి స్పందన లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో రెండేళ్లలో రూ.6,317 కోట్ల సింగరేణి నిధులు పక్కదారి పట్టాయి అని ఆరోపించారు. సింగరేణిలో సుమారు 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయమైందన్నారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.60 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. కార్మికుల లాభాల వాటా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, కార్మికుల లాభాల వాటా, బోనస్ చెల్లించకుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లను ముట్టడిస్తాము అని హెచ్చరించారు. బొగ్గు కొరత పేరుతో అబద్ధాలు చెబుతూ.. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గిస్తుందన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 7,778 మెగావాట్ల నుంచి 24 వేల మెగావాట్ల స్థాయికి పెంచాము అని కేటీఆర్ అన్నారు. సింగరేణి బొగ్గు సరఫరా, విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వం సమగ్ర నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ పనితీరుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి అని డిమాండ్ చేసారు. సింగరేణి నిధులతో ఫుట్‌బాల్ ఈవెంట్‌కు రూ.10 కోట్లు ఈ రేవంత్ రెడ్డి ఖర్చు చేసిండు. కేసీఆర్ హయాంలో 16 శాతం నుంచి 32 శాతానికి పెరిగిన కార్మికుల లాభాల వాటా పెంచారు అన్నారు సింగరేణి కార్మికుల కోసం వారసత్వ ఉద్యోగాలను పునరుద్ధరించిన ఘనత కేసీఆర్ దే అని గుర్తు చేసారు. పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల కోసం నెలకు మూడుసార్లు మెడికల్ బోర్డులు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు. బెల్లంపల్లిలో కేసీఆర్ హయాంలో 7,600 మందికి పట్టాలు ఇస్తే, ప్రస్తుతం సుమారు 3,000 ఇళ్లకు సంబంధించిన భూములను 22-ఏ నిషేధిత జాబితాలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చింది. 2028లో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తేనే సింగరేణికి రక్షణ ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బాల్క సుమన్, గండ్ర వెంకట రమణా రెడ్డి, నడిపెల్లి దివాకర్ రావు, పుట్టా మధుకర్, దుర్గం చిన్నయ్య, సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ టీ. జీవన్ రెడ్డి, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భూక్యా జాన్సన్ రాథోడ్, కౌశిక హరి, గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రూద్రూర్ తహసీల్దార్ తారాబాయి సస్పెన్షన్

ఈ మేరకు ప్రోసిడింగ్ నెంబర్ ఎ3 /1400 /2026 ను ఈ నెల 12 ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎఫ్ఆర్ 53 ప్రకారం జీవనభృతి మాత్రమే ఇస్తూ, విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని ఆర్డర్ లో పేర్కొన్నారు. కలెక్టర్ ఆర్డర్ ప్రకారం సస్పెన్షన్ లో ఉన్న అధికారి ఎలాంటి అధికారిక విధులు నిర్వహించరాదు. హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదు. అయినప్పటికీ తహసీల్దార్ తారాబాయి బహిరంగంగా కనిపించడంపై రెవెన్యూ వరాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. సస్పెన్షన్ లో ఉన్న తాహసీల్దార్ మండలంలో రోడ్ పై పనులు పరిశీలించడం దానికి రెవిన్యూ ఉద్యోగులు ఉండటం చర్చ జరుగుతుంది. తాను సెలవులో ఉన్నానని దానిన పోడిగించుకున్నట్టు రెవిన్యూ శాఖలో తారాబాయి ఉధంతం పై తోటి అధికారులు చెబుతున్నారు. కాని ఎకంగా ఇంచార్జీ తహసీల్ధార్



GOVERNMENT OF TELANGANA
PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, NIZAMABAD
Present: SMT. ILA TRIPATHI, I.A.S.

Proc.No.A3/1400/2026 Date: 12.10.2026

Sub: Public servants - Nizamabad District - Smt. B. Tara Bai, Tahsildar, Rudrur Mandal found absent without leave - (Dies Non) Unauthorized absence not covered by grant of leave w.e.f-07.10.2026 -Suspension from Service - Orders Issued.

Ref: 1. CEO, TG, Hyderabad Memo.No.868/Elecs.B/B1/2026-29, Dtd. 15.06.2026
2. Dist. Election Officer & Collector, Nizamabad Circular No.H5/827/2025, DTd. 20.06.2026
3. Revenue Divisional Officer, Bodhan Lr.No.A1/01/2026, Dtd.07.10.2026.
4. District Collector, Nizamabad instructions Dtd.08.10.2026

ooOoo

ORDER:

WHEREAS, the CEO, TG, Hyderabad issued instructions to all the EROs, AEROs, BLO Supervisors and BLOs involved in SIR exercise shall not be transferred/ recommended for transfer and also shall not be granted any long leaves during the period of SIR exercise, except if any emergency, that too with prior approval of the Election Commission of India, failing which, suitable action will be initiated/recommended against the persons responsible for such lapses. In this connection the District Election Officer & Collector, Nizamabad have issues circular instructions for strict compliance of the instructions issued by the Chief Election Officer, TG, Hyderabad.

AND WHEREAS, in spite of above instructions from the of the Chief Election Officer, TG, Hyderabad and District Election Officer & Collector, Nizamabad to complete SIR process in stipulated time, notice generation, conduct of hearing on notice issued, disposal of claims and objection in SIR Process in Rurdur Mandal, Smt. B. Tara Bai, Tahsildar, Rudrur Mandal being AERO for Rudrur Mandal, she is found absent w.e.f-07.10.2026 without prior intimation or approval of leave period from the District Collector, Nizamabad. This shows dereliction and gross negligence of the Officer in implementation of Government programs properly and up to the satisfaction of the higher officials of the District.

AND WHEREAS the District Collector, Nizamabad after noticing that the officer is absent without leave and her absence amounts to dies-non and unauthorized absence not covered by grant of leave, has decided to place Smt. B. Tara Bai, Tahsildar, Rudrur Mandal, under suspension w.e.f-07.10.2026.

ఉన్నప్పటికి, వేటు పడిన అధికారిణి ఎలా విధులకు హాజరు అయ్యారు, అధికారులే పనులకు పురమాయించారా అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఒక వేళ అధికారుల అనుమతి లేకుండా మండలంలో తారాబాయి



::2::

NOW, THEREFORE, in exercise of the powers conferred by sub-rule(1a) of Rule-8 R/w Rule-(19) of A.P.C.S.(CCA) Rules, 1991, the Collector, Nizamabad (Competent Authority) hereby places the Smt. B. Tara Bai, Tahsildar, Rudrur Mandal under suspension with immediate effect, and he shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings against her.

It is further ordered that during the period of this orders remains in force, the headquarters of Smt. B. Tara Bai, Tahsildar, Rudrur Mandal shall be Nizamabad and the said individual shall not leave the headquarters without obtaining the prior permission of the undersigned.

During the period of suspension, the individual is entitled for subsistence allowances under the provisions of F.R. 53(1) and (ii) (a).

Sd/-
District Election Officer &
Collector, Nizamabad

To

Smt. B. Tara Bai, Tahsildar, Rudrur Mandal
(Through for Revenue Divisional Officer, Bodhan to service and return the served copy)
Copy to Revenue Divisional Officer, Bodhan for information.
Copy to CC to Collector/Joint Collector, Nizamabad.
//Attested\\
Administrative Officer,
Collectorate, Nizamabad

అధికారికంగా విధులకు హాజరు అవుతే ఇది కలెక్టర్ ఉత్తర్వులను ధిక్కరించడమే అవుతుందని న్యాయ నిపుణులు అంటున్నారు. దీని పై కలెక్టరేట్ నుండి మరో చర్య ఉంటుందా అనేది ఆసక్తికరంగా మారింది.

## ఎఫ్ సిఆర్ఏ సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశంలో ఎంపీ అర్వింద్

విదేశాల నుంచి అందే నిధులు చట్టబద్ధమైన మార్గాల్లో వినియోగించబడేలా చూడటం, నిధుల వినియోగంలో పారదర్శకతను పెంపొందించడం, సంబంధిత సంస్థల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం వంటి అంశాలు ఈ సమావేశాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దేశ వాణిజ్య రంగ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, ఎగుమతుల ప్రోత్సాహం, దేశీయ పరిశ్రమలకు అవకాశాల కల్పన, వాణిజ్య రంగంలో ఎదురవుతున్న సవాళ్లు వంటి అంశాలపై పార్లమెంటరీ కమిటీల ద్వారా జరిగే పరిశీలనలు, చర్చలు దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైనవన్నారు. పార్లమెంటరీ కమిటీల సభ్యుడిగా వివిధ రంగాలకు సంబంధించిన విధానపరమైన అంశాల పరిశీలనలో భాగస్వామ్యం కావడం ద్వారా ఎంపీ అర్వింద్ ధర్మపురి దేశ అభివృద్ధికి సంబంధించిన చర్చల్లో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విధానాల



రూపకల్పనలో పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన అమలు అత్యంత కీలకమని ఎంపీ అర్వింద్ ధర్మపురి పేర్కొన్నారు. పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో పాల్గొని, దేశ అభివృద్ధికి దోహదపడే విధానపరమైన చర్చల్లో భాగస్వామ్యం కావడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

# పారిశ్రామిక ప్రగతిలో యువత, మహిళలకు ప్రాధాన్యం

రకరకాల ఆలోచనలు, ప్రపంచంలో జరుగుతున్న అభివృద్ధి, వస్తున్న నూతన విధానాలను సంపూర్ణంగా యువత తరానికి అందించాలంటే, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల విధానాలే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు, చట్టాలను కూడా అవగాహన కల్పించు కోవాలసిన అవసరం ఉందని చెప్పారు. "యువతకు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు, నూతన విధానాలు, చట్టాలపై అవగాహన కల్పించడంలో సమాఖ్యలు, చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించే సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఒకే వేదికపై వివిధ రంగాల అనుభవజ్ఞులను కలుసుకోవడం, వారి ఆలోచనలు, అనుభవాల నుంచి నేర్చుకోవడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు పారిశ్రామిక, రాజకీయ, న్యాయ, సినీ రంగాల్లో సాధించిన విజయాలను నమోదు చేసి భవిష్యత్ తరాలకు అందించడం ద్వారా యువతకు స్ఫూర్తినివ్వవచ్చన్నారు. భారతదేశానికి 2047 అత్యంత ప్రాధాన్యత కలిగిన సంవత్సరమని, స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే నాటికి దేశం సాధించిన ప్రగతిని సమీక్షించుకోవడంతో పాటు, భవిష్యత్ లక్ష్యాల సాధనకు స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిదాలన్న వికసిత్ భారత్--2047 లక్ష్యాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2025లో తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి, రాష్ట్ర అభివృద్ధికి నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించడంతో పాటు తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. రాష్ట్రాన్ని మూడు ప్రాంతీయ ఆర్థిక విభాగాలుగా విభజించి, ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, జనాభా, వనరులకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాం. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని సుమారు 2,100 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో 1.34 కోట్ల జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోర్ అర్బన్ రీజియన్ క్యూర్ ను గుర్తించామన్నారు. హైదరాబాద్‌లోని కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటి ప్రాంతానికి తరలించి నగరంలో సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ ప్రాంతంలోని కాలుష్యకారక పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన రాయితీలు, అనుమతులు, ఇతర సహకారం అందించాలనే ఉద్దేశంతో హిల్ట్ పాలసీని తీసుకొచ్చామన్నారు. పరిశ్రమల తరలింపు ప్రక్రియలో పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందిస్తున్నామని, హైదరాబాద్ అభివృద్ధిలో ఓఆర్ఆర్ కీలక పాత్ర పోషించిందన్నారు. మెరుగైన రవాణా అనుసంధానంతో ఐటీ, ఫార్మా, విద్య, సర్వీస్ రంగాలు విస్తరించి నగరం నాలెడ్జ్ హబ్‌గా ఎదిగిందని, ఇదే తరహాలో ఓఆర్ఆర్‌కు వెలుపల సుమారు 50 కిలోమీటర్ల పరిధిలో 360 కిలోమీటర్ల మేర రీజినల్ రింగ్ రోడ్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్యనున్న సుమారు 10,500 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని పెరి అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించి, మాన్యుఫ్యాక్చరింగ్ జోన్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. ఈ ప్రాంతం యువ పారిశ్రామికవేత్తలకు స్టార్టప్‌లు, కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు గొప్ప అవకాశాలను అందిస్తుందని, రీజినల్ రింగ్ రోడ్ నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న సుమారు లక్ష చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గా అభివృద్ధి చేయాలని ప్రణాళిక రూపొందించామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలన్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రణాళికలతో పాటు వాటి అమలుకు అవసరమైన కార్యాచరణ, పెట్టుబడులు ఎంతో కీలకమన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. పెట్టుబడులు పెట్టి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ప్రపంచంలోని ప్రముఖ నగరాలతో పోటీపడే స్థాయికి హైదరాబాద్‌ను తీసుకెళ్లాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. ప్రపంచ ప్రఖ్యాత కార్పొరేట్ సంస్థల్లో సేవలు అందించే వారిలో భారతీయులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అంతవరకే పరిమితం కాకుండా మనవాళ్లు సొంతంగా స్టార్టప్‌లు స్థాపించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల భాగస్వామ్యం పెరిగిన దేశాలు ఆర్థికంగా పురోగమిస్తున్నాయని, భారతదేశంలోనూ మహిళల పారిశ్రామిక భాగస్వామ్యాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని, యువత, మహిళలకు సమానంగా అవకాశాలు కల్పించడం ద్వారా పారిశ్రామిక రంగంలో రాష్ట్రం మరింత పురోగతి సాధించగలదు" అని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎంపీలు డాక్టర్ కె లక్ష్మణ్, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వి,హనుమంతరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# కొక్కొండ గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్





ఎల్లారెడ్డి, బతుకమ్మ : ఎల్లారెడ్డి మండలం కొక్కొండ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘం భవనంతో పాటు, వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. బుధవారం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళా సంఘాల విజ్ఞప్తికి స్పందించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. గతంలో కొక్కొండ గ్రామ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ సంఘ కార్యకలాపాల నిర్వహణకు ప్రత్యేక భవనం అవసరమని ఎమ్మెల్యే మదన్ మోహన్ ని కలిసి విజ్ఞప్తి చేశారు. మహిళా సంఘాల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రూ.10 లక్షలు మంజూరు చేయడంతో భవన నిర్మాణం పూర్తయిందన్నారు. నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ భవనం మహిళా సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సంఘ కార్యకలాపాలను సమర్థవంతంగా కొనసాగించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడనుందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి, స్వావలంబనకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహిళా సంఘాల విజ్ఞప్తికి స్పందించి, ఇచ్చిన హామీని నెరవేర్చి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కి మహిళా సంఘాల సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన 7 సన్న రకాల ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ చెల్లించడం రైతులకు ప్రయోజనకరమని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, మహిళల అభివృద్ధికి తోడ్పాటునందిస్తూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోదీ 25 ఏళ్ల పాలనలో అభివృద్ధి దిశగా భారత్






## ఛాయ్ పే చర్చ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ప్రపంచంలో విశ్వ గురువుగా నిలువస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ తెలిపారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజా రాజకీయ జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రద్ధానందే గంజిలో బుధవారం " చాయ్ మిలన్ ఏ మోదీ జీ 25" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా 12 ఏళ్ల దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ఎనలేని ప్రజాసేవ చేస్తున్నారని గుర్తు చేశారు. అనేక పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చి రైతులు, మహిళలు, పేద కుటుంబాలు, వృద్ధులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు అండగా నిలుస్తున్నారన్నారు. వైద్యం, ఇల్లు, బ్యాంకింగ్, ఆహార భద్రత వంటి రంగాల్లో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. జన్ధన్ యోజన ఉజ్వల యోజన కిసాన్ సామాన్ నిధి ఆయుష్మాన్ భారత్ ఆవాస్ యోజన గరీబ్ కళ్యాణ్ అన్న యోజన జల్జీవన్ మిషన్ తదితర పథకాలతో కోట్ల మంది లబ్ధిపొందుతున్నారన్నారు. 2014 తర్వాత జాతీయ రహదారులు, రైల్వే, ఆసుపత్రులు, అంతరిక్షం, వైమానిక, సైనిక రంగాల్లో ఎన్నోరెట్ల వృద్ధి జరిగిందన్నారు. భారతదేశ జీడిపి 10వ స్థానం నుంచి ఏకంగా 4వ స్థానంకి ఎగబాకడం కేవలం మోదీ వల్లనే సాధ్యమైందని చెప్పారు. అనంతరం ఇందూరు ఛాయ్ వాలా మాదాసు స్వామి యాదవ్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైన నాయకుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కొనియాడారు. నిరుపేద తల్లి కడుపున పుట్టి రైలులో చాయ్ విక్రయిస్తూ ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. 25 సంవత్సరాల ఈ ప్రజా రాజకీయ జీవితం రాబోయే తరాలకు మార్గదర్శనం వంటిదన్నారు. తన కుటుంబ మూలాలు కూడా చాయ్ అమ్మిన కుటుంబానికి చెందినవి కావడం పట్ల ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు శ్యామ్, కార్పొరేటర్లు బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ కిషోర్ , గుమస్తా సంఘం అధ్యక్షులు బాలు, దడువై సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హమాలీ సంఘం అధ్యక్షులు అంజయ్య యాదవ్, పైట వెంకటేశం, ఆగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

ఇందూర్, బతుకమ్మ : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 15, 16 తేదీలలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్లకు అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం-6 ద్వారా, ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వాటికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునిసూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని, ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో



పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు, మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## దసరా పండుగ వేళ

# మందుబాబులకు షాక్

హైదరాబాద్, బతుకమ్మ : తెలంగాణలో దిగుమతి మద్యం ధరలు భారీగా పెంచిన సర్కార్. స్కాచ్, సింగిల్ మాల్ట్ విస్కీ ధరలసవరించింది. వోడ్కా, జిన్, టేకిలా ధరలూ పెంపుదలచేసింది. ప్రీమియం వైన్,షాంపైన్ ధరలకు రెక్కలు వచ్చాయి. మొత్తం352 విదేశీ మద్యం బ్రాండ్ల ధరల్లో మార్పులు చేస్తూ నూతన ధరల జాబితా విడుదల చేసిందితెలంగాణ ఆబ్కారీ శాఖ. సవరించిన గరిష్ఠ చిల్లర ధరల ( ఎమ్మార్పీ) ప్రకారమే విక్రయాలు,వైన్ షాపులు,బార్లు, రెస్టారెంట్లు,డిస్ట్రిబ్యూటర్లకు కొత్తధరల నిబంధనలు వర్తింప చేయనుంది. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠినచర్యలు, నిబంధనలు ఉల్లంఘిస్తే షాపుల లైసెన్సులు రద్దు చేసే అవకాశం. మద్యంవిక్రయాలపై స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసిన అబ్కారీ అధికారులు. దసరా పండగ వేళమందుబాబులకు షాకిచ్చింది. పండగ వేళ జరిగే అమ్మకాలతో ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయంవస్తుందని అంచనా వేసింది.

# సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు..

## త్రి ఫేజ్ విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలని డిమాండ్..

## గంటల కరెంటు ఇస్తామని ఏఈ హామీతో నిరసన విరమణ



కమ్మర్‌పల్లి, బతుకమ్మ: కమ్మర్ పల్లి మండలంలోని నర్సాపూర్ గ్రామ రైతులువ్యవసాయానికి త్రి ఫేజ్ విద్యుత్ సరఫరా సక్రమంగా అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సబ్‌స్టేషన్‌నుముట్టడించారు. బుధవారం సబ్ స్టేషన్ లో రోజుకి కనీసం ఆరు గంటలు కూడా నిరంతరాయంగావిద్యుత్ సరఫరా చేయడం లేదని, దీంతో సాగు చేసిన వరి ఎండిపోయి పరిస్థితినెలకొందని రైతులు ఆందోళనకు దిగారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉంది, ఈ సమయంలో నీరుఅందకపోతే చేతికొచ్చిన పంట నష్ట పోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికేవిత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఇతర వ్యవసాయ పనుల కోసం పెద్ద మొత్తంలోపెట్టుబడులు పెట్టారని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా పంటలుకాపాడుకోవడం కష్టంగా మారిందని వాపోయారు.వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న తమకు పంటనష్టం జరిగితే కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా రైతులు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పై సంబంధిత ఏఈ ని ఫోన్ లోనిలదీశారు. వ్యవసాయానికి రోజుకు 12గంటల పాటు 3 ఫేజ్ విద్యుత్సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఆందోళనకు స్పందించిన ఏఈ ఇక నుంచి రోజుకు 12 గంటల పాటు 3ఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతోరైతులు ఆందోళన విరమించి వెనుదిరిగారు.ఈ కార్యక్రమంలో రైతులు జీవన్, రాజేందర్, రాజశేఖర్, కట్ట రాజు, దీక్షిత్, నరేష్, కుమ్మరి రమేష్, ముత్తన్న, బుచ్చన్న, సురేష్, గంగస్వామి, గంగన్న, రాజారెడ్డి, రజినీకాంత్, సాంబయ్య, రాజన్న, రాజేష్, గోపాల్ తదితరులుపాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన పల్లె గంగారెడ్డి



వెబ్ డెస్క్, బతుకమ్మ:కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కలిసారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి జాతీయ పసుపు బోర్డు కార్యకలాపాల గురించి వివరించడంతో పాటు, పసుపు రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రైతుల సమస్యలకు తగిన పరిష్కారం చూపండి, పసుపు రైతులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించారు అని పల్లె గంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘం అధ్యక్షులు సాయి రెడ్డి , అధికార ప్రతినిధులు పాల్గొన్నారు

# ఆటవి అధికారులను అడ్డుకున్న ఐదుగురి అరెస్ట్

ఎల్లారెడ్డి, బతుకమ్మ:ఎల్లారెడ్డి ఆటవి రేంజ్పరిధిలో హాజీపూర్ లో విది నిర్వహణలో ఉన్నబీట్ ఆఫీసర్ ల విధులు అడ్డుకున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎల్లారెడ్డిపోలిసులు తెలిపారు. హాజీపూర్ బీట్ పరిధిలో అటవీ భూముల ఆక్రమణల సమాచారం తెలిసి 2026 సెప్టెంబర్ 30 న బీట్ ఆఫీసర్ లు నాయకోటిశ్రీనివాస్, ప్రదీప్ లు అక్కడికి వెళ్లారు. హాజీపూర్ తాండ కు చెందిన సభావత్ దేవులా, సబావత్ దేవిసింగ్, సభావత్ గంగారం,సభావత్ గోవింద్, సభావత్ గంగారంలు విధులకు అడ్డు రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు కాగా ఈ నెల 13న ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## ప్రాణం పోయే క్షణంలో..
## 'డయల్ 112' ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టింది




కామారెడ్డి,బతుకమ్మ: వ్యక్తిగత సమస్యలతో జీవితంపై విరక్తి చెంది రైల్వేట్రాక్‌పై ఆత్మహత్యకు సిద్ధపడ్డ వ్యక్తి. ప్రాణం పోయే క్షణంలో 'డయల్ 112' కు వచ్చిన ఒక కాల్ ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టింది. మంగళవారం రాత్రి క్షణాల వ్యవధిలో కామారెడ్డి పోలీసులుసమయస్ఫూర్తితో పునర్జన్మ పొందారు. ఫోన్‌లో నిరంతరం ధైర్యంచెబుతూనే, సాంకేతికతను ఉపయోగిస్తూ లోకేషన్ పసిగట్టి దేవునిపల్లి -రామారెడ్డి పోలీసులు రైల్వే ట్రాక్ పై వ్యక్తిని కాపాడేందుకు పోలీసులుచేసిన సాహసం నిజంగా ప్రశంసనీయమని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. జీవితం ఎంతో విలువైనది.. ఎలాంటి కష్టమొచ్చినా చావు పరిష్కారం కాదు. మీఆత్మీయులతో సమస్యను పంచుకోండి. ఆపదలో ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే 112 కు కాల్ చేయండి అని ఎస్పీ సూచించారు.

## కామారెడ్డి బీజేపీ మహిళా మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీగా రాథోడ్ సునీత



కామారెడ్డి, బతుకమ్మ : భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా మహిళా మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీగా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన రాథోడ్ సునీత నియమితులయ్యారు.బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు ఆదేశాల మేరకు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పావని రెడ్డి రాథోడ్ సునీతను జిల్లా జనరల్ సెక్రెటరీగా ప్రకటించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మహిళా మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని రాథోడ్ సునీత తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి కొరకు స్పెషల్ ఫండ్ ఇవ్వాలి

### 26వ డివిజన్ లో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్..

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నియోజకవర్గ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫండ్ ఇవ్వాలని, ఇప్పటికే అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని 26వ డివిజన్ లో రోడ్డు పనులకు బుధవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఏడాది కార్పొరేషన్ లో పాలక వర్గం లేకపోవడం, కౌన్సిల్ సమావేశం జరగకపోవడంతో నిధులు లేవన్నారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రతి డివిజన్ కు రూ. 20 లక్షలు కేటాయించారన్నారు. వీటితో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు .అలాగే ప్రతి డివిజన్ కు కోటి రూపాయల పనులు కూడా ప్రారంభమవుతున్నాయని తెలిపారు. అర్బన్ చాలెంజ్ ఫండ్, ఖిల్లా రామాలయంలో రోప్ వే కు డీపీఆర్ కూడా సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కూరగాయల ఉమారాణి, స్థానిక కార్పొరేటర్ బంటు రాము, బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ సిఐటియు ,ఏఐటీయూసీ వినతి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ,ఏఐటీయూసీ నాయకులు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు రమేష్ బాబు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఓమయ్య మాట్లాడుతూ ప్రధానంగా కార్మికులకు ప్రతినెలా ఒకటో తేదీ వేతనాలను చెల్లించాలని అదేవిధంగా కార్మికులందరికీ చెప్పులు, సబ్బులు, నూనెలు, రెండు జతల బట్టలు ఇవ్వాలని అదేవిధంగా చీపుర్లు, పారలు, పనిముట్లను అందజేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పండగ సెలవులు, జాతీయ సెలవులను అమలు జరపాలని ,ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నేరుగా వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 1181 ఉపసంహరించుకోవాలని రెండవ పిఆర్సి ని ప్రకటించ కనీస వేతనం 26000 అమలు జరపాలని, సరెండర్ లీవ్ డబ్బులను చెల్లించాలని మెకానిక్ షెడ్ ను ఏర్పాటు చేయాలని, చనిపోయిన కార్మికులకు 30 వేల రూపాయలు దహన సంస్కారాలకు చెల్లించాలని ,వారి వారసులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పై పని భారం తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ 15 రోజుల్లో కార్మికులకు ఇవ్వాల్సిన బట్టలు, చెప్పులు, సబ్బులు, నూనెలను, అందజేస్తామని ,మెకానిక్ షెడ్డు ను ఏర్పాటు చేస్తామని 5వ తేదీ లోపు వేతనాలను చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో పాటు



వేతనాల పెంపుదల , కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు ప్రభుత్వానికి రాస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భూపతి, సుర రవి ఏఐటీయూసీ నాయకులు రాజశేఖర్ , చిన్ను భాయ్ లలిత , కార్మికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రాజకీయ జోక్యం ఎందుకు?

- లబ్ధిదారులకు న్యాయం చేయాలి...
- అధికారుల తీరుపై సమగ్ర విచారణ జరపాలి...
- ఆవేదన వ్యక్తం చేసిన అంబం (ఆర్ )గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్..

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : పేద ప్రజలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకం ఇందిరమ్మ ఇళ్ల పథకం. అయితే రుద్రూర్ మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రాజకీయ జోక్యం జరుగుతోందనే ఆరోపణలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయని గ్రామ సర్పంచ్ కుర్లేపు గంగాధర్, ఉప సర్పంచ్ రేపల్లి సాయిప్రసాద్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికార పార్టీకి చెందిన కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు అమాయక ప్రజలను మభ్యపెడుతూ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో రాజకీయాలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ పాత్రపై కూడా పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. ఒకే గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణల పై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయాలకు అతీతంగా, నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు. ముఖ్యంగా, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ సర్పంచ్ సంతకం లేకుండానే ఇందిరమ్మ ఇల్లు కన్ఫర్మ్ చేశామని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, ఆ ప్రక్రియ ఏ నిబంధనల ప్రకారం చేపట్టారు? సంబంధిత అధికారుల ఆమోదం ఉందా? లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పేద ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయ ప్రయోజనాలకు వేదిక కాకూడదని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరగాలన్నారు. అనర్హులకు ప్రయోజనం కల్పించారనే అనుమానాలు ఉంటే వాటిని కూడా నిష్పక్షపాతంగా విచారించాలని కావున జిల్లా ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియలో నిబంధనలు పాటించారా?లేదా అన్నది తేల్చాలి. పంచాయతీ కార్యదర్శి విధుల నిర్వహణపై వచ్చిన ఆరోపణలను పరిశీలించి, తప్పులు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం



చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు నిజాలు తెలియాలని, అర్హులైన పేదలకు న్యాయం జరగాలని, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు.

## మహాచండి, కూష్మాండ రూపంలో అమ్మవారు...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : మండల కేంద్రంలోని రుద్రూర్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు బుధవారం అమ్మవారు మహాచండి, కూష్మాండ రూపంలో విశేష పూజలందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి మండపం వద్ద కుంకుమార్చనలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. అమ్మవారికి సేవా కార్యక్రమంలో (1990-91) ఎస్ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన్ నర్సింలు, గంగాదాసు, నాగరాజ్, శ్రీనివాస్ దేశాయ్, గంగాధర్, సంపత్ విజయ, కిరణ్, సాయిలు, రాములు, విజయ్, రమేష్, సాయిబాబా, జిలోజి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### రోస్టర్ పాయింట్ల సవరణ కోసం

# ఈ నెల 15న ధర్నా

### మాలలంతా పెద్ద ఎత్తున తరలిరావాలి: తలారి సాయన్న



ఇందల్వాయి ,బతుకమ్మ :ఎస్సీ రిజర్వేషన్ల లో రోస్టర్ పాయింట్ల సవరణ కోసం ఈ నెల 15న నిజామాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాలో నిర్వహించనున్న ధర్నాకు మాలలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని రూరల్ ఇన్‌చార్జి తలారి సాయన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య మాట్లాడుతూ, 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా, 2025 ఏప్రిల్ 14న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టి, మాలలు సహా 25 ఉపకులాలను గ్రూప్-3లో చేర్చి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించారని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల తెలంగాణలో మాల విద్యార్థులకు విద్యాపరంగా, నిరుద్యోగులకు ఉద్యోగాల పరంగా, ఉద్యోగులకు పదోన్నతుల విషయంలో నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రోస్టర్ పాయింట్లలో 22, 41, 62, 77, 91 స్థానాల కేటాయింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, న్యాయం జరిగేలా సవరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో 15న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు పాశం నరసయ్య, ప్రధాన కార్యదర్శి కమ్మరి గంగారం, పాశం ప్రవీణ్, కమ్మరి శివ, బొక్క గంగాధర్, సదర్ పెద్దమనిషి తుమ్మల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ మల్కాపూర్ గ్రామాల్లో బతుకమ్మ సంబరాల్లో సంస్కార భారతి సభ్యులు

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : నిజామాబాద్ రూరల్ మండలంలోని లక్ష్మాపూర్, మల్కాపూర్ గ్రామంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో సంస్కార భారతి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి మాధురి మాట్లాడుతూ దేవతను పూల రూపంలో కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణలోని పల్లెలోనే ఉన్నదని, అది బతుకమ్మ రూపంలో ఆటపాటలతో కూడిన సంస్కృతిక వారసత్వంగా వస్తున్నదని తెలిపారు. గ్రామంలో బతుకమ్మను ఆడుతున్న వారిని పరిశీలించి వారిలో మంచిగ పాడిన వారికి మంచి బతుకమ్మను తీర్చని వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఇందులో గ్రామ సర్పంచ్ నీరజ కార్తిక్, సంస్కార భారతి ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతోమందికి తెలియజేస్తున్నారని అన్నారు. గ్రామ పెద్దలు, ఉపసర్పంచ్ లక్ష్మి, విడిసి చైర్మన్ గట్టు గంగాధర్ బాగా రెడ్డి , సంస్కార భారతి కార్యకర్తలు నగర కన్వీనర్ నగుర్తి శంకర్, కె.వి రమణాచారి, అవన్ కుమార్ , మల్లేష్ , శ్రీనివాసచారి మధుసూదనాచారి, నాగనాథ్, సయా రెడ్డి, ప్రచార ప్రముఖ్ శ్రీకాంత్, దామోదర్ రెడ్డి, శ్రీలత, శశికళ, పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరా పరిస్థితిని సమీక్షించిన డైరెక్టర్ ఆపరేషన్స్ మధుసూదన్

నిజామాబాద్ , బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లి, సిరికొండ, భీమ్‌గల్, పోచంపాడ్ సబ్‌స్టేషన్లను తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ ఆపరేషన్స్ మధుసూదన్, బాబు రావుతో కలిసి సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని సమీక్షించారు. ఈ పర్యటనలో భాగంగా 220/132/33 కె.వి. సబ్‌స్టేషన్, డిచ్‌పల్లి; 132/33 కె.వి సబ్‌స్టేషన్, సిరికొండ; 220 కె.వి సబ్‌స్టేషన్, భీమ్‌గల్; 132/33 కె.వి. సబ్‌స్టేషన్, పోచంపాడ్‌లను సందర్శించి, ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ 33 కె.వి. ఫీడర్లపై విద్యుత్ లోడ్లు, 132/33 కె.వి. సబ్‌స్టేషన్లలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల లోడింగ్ పరిస్థితులను సమీక్షించారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ పనితీరును పరిశీలించి, గ్రిడ్ స్థిరత్వాన్ని కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా, పవర్



ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడకుండా నిరంతరం లోడ్ పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్ వ్యవస్థలో సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన చర్యలు చేపట్టడం ద్వారా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యుత్ సరఫరా వ్యవస్థ స్థిరత్వం,



పవర్ ట్రాన్స్ ఫార్మర్ల సురక్షిత నిర్వహణ, ,వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఈ పర్యటన నిర్వహించినట్లు తెలిపారు.ఈ పర్యటనలో బాబు రావు, ఎస్ ఈ ట్రాన్స్ కో ఆరోగ్య రాజు, డిఈ డిచ్‌పల్లి హరిచంద్, డిఈ ఆర్మూర్ రఘు, ఏడిఈ ఆపరేషన్, డిచ్‌పల్లి శ్రీనివాస్, ఏడిఈ ఆపరేషన్, పెర్కిట్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్‌లో నిరసనలపై నిషేధాన్ని ఎత్తివేయాలి

### పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్



ఇందూర్, బతుకమ్మ : జంతర్ మంతర్‌లో నిరసనలపై నిషేధాన్ని ఎత్తివేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. న్యూఢిల్లీ జంతర్ మంతర్‌లో కేంద్ర ప్రభుత్వం నిరసన కార్యక్రమాలపై నిషేధం విధించడం సరైంది కాదని, నిన్న జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసన చేస్తున్న సీజేపీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంక, అజింక్య షిండే లను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారన్నారు.ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న నాయకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం ద్వారా ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించడం సరైంది కాదన్నారు. దేశ రాజధానిలోని జంతర్ మంతర్ లో ప్రజలు తమ సమస్యలను, ప్రజా వ్యతిరేక విధానాలపై తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే ముఖ్యమైన నిరసన ప్రదేశమన్నారు. ఆంక్షలు విధించడం రాజ్యాంగబద్ధమైన హక్కులను కాలరాయడమేనన్నారు. అరెస్ట్ అయిన వారిని వెంటనే విడుదల చేయాలని తప్పుడు కేసులను కొట్టివేయాలనీ, జ్ఞానేశ్ కుమార్ ను బర్తరఫ్ చేయాలని, సర్ ప్రక్రియను దేశవ్యాప్తంగా నిలిపివేయాలని రాజేశ్వర్ డిమాండ్ చేశారు.

## కంది పంటపై రైతులకు అవగాహన సదస్సు



మద్నూర్, బతుకమ్మ : కంది పంట సాగు, సస్యరక్షణ చర్యలపై మండల పరిధిలోని మేనూర్ గ్రామ రైతు వేదికలో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వానకాలం సీజన్‌లో కేవీకే రుద్రూర్ నుండి సరఫరా చేసిన కంది డబ్ల్యూఆర్ జి -97 రకం పంటపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేవీకే రుద్రూర్ శాస్త్రవేత్త ఇందుధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కంది పంటను ఆశించే వివిధ రకాల పురుగులు, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు కూలంకషంగా వివరించారు. అనంతరం రైతులకు కంది పంటపై పిచికారీ చేయడానికి ఉచితంగా వేప నూనెను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి (ఏఓ) రాజు మాట్లాడుతూ.. రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో సాగు చేయబోయే పంటల యాజమాన్య పద్ధతులు, విత్తన సబ్సిడీ వివరాలను రైతులకు తెలియజేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఎల్ నినో ప్రభావం మరియు దాని వల్ల వాతావరణంలో వచ్చే మార్పుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్, ఉప సర్పంచ్, ఏఈవో విశాల్ గౌడ్,మండల పరిధిలోని పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## టిఆర్ పి జుక్కల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా వాగ్మారే ఖండేరావు నియామకం



మద్నూర్, బతుకమ్మ : తెలంగాణ రాజ్యాధికార పార్టీ కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా వాగ్మారే ఖండేరావు వాగ్గు నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న, రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ ఆకుల హస్మండ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మహ్మద్ తాహెర్ ఆదేశాల మేరకు ఖండేరావును ఈ పదవికి ఎంపిక చేశారు. బుధవారం జిల్లా అధ్యక్షులు మహ్మద్ తాహెర్ చేతుల మీదుగా ఖండేరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వాగ్మారే ఖండేరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంకితభావంతో, నిబద్ధతతో పనిచేస్తూ జుక్కల్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఖండేరావు నియామకం పట్ల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు...



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో బుధవారం బతుకమ్మ సంబరాలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ గుడి, ఊరడమ్మా గుడి, గాంధీ చౌరస్తాలో బతుకమ్మలను పెట్టి బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిగామ సుమలత కృష్ణ, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ పట్ల సురేష్, మాజీ జెడ్పిటిసి నారోజి గంగారం,మాజీ సర్పంచ్ బాపూజీ సావిత్రి లింగం, కురుమజి సాయిలు, బాపూజీ లింగం, పట్ల సంతోష్ పటేల్, పట్ల శ్రీకాంత్, ఎర్రోళ్ల సురేందర్, కుర్మాజీ గంగారం,నారోజీ లచ్చయ్య మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఎముకలతో నూనె తయారి

### చీతా ఫోర్స్ దాడిలో బట్టబయలు



బోధన్, బతుకమ్మ : బోధన్ పట్టణంలోని గాంధీనగర్ లో పశువుల కొవ్వు, ఎముకలతో నూనె తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు చీతా ఫోర్స్ దాడి చేసింది. నిజామాబాద్ సీపీకి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు చీతాఫోర్స్ పోలీసులు బుధవారం కల్తీ నూనె తయారి కేంద్రంపై దాడి చేశారు. ఈ దాడిలో పశువుల కొమ్ములు, ఎముకలతో తయారు చేసిన 900 లీటర్ల నూనెను గుర్తించారు. పశువుల ఎముకలతో నూనె తయారు చేస్తున్న షఫీఉద్దీన్, మహ్మద్ సోఫీ ఉద్దీన్, అబ్దుల్ అన్వర్ లను అదుపులోకి తీసుకున్నారు. వారిని బోధన్ పట్టణ పోలీసులకు అప్పగించారు. ఈ దాడిలో చీతా ఫోర్స్ ఎస్సై శ్రీనివాస్, బోధన్ ఎస్సై రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ హరిత విద్యాలయంగా

# కోనాపూర్ పాఠశాల ఎంపిక..



కమ్మర్‌పల్లి, బతుకమ్మ: కమ్మర్‌పల్లి మండ లంలోని కోనాపూర్ పాఠశాల వరుసగా రెండోసారి స్వచ్ఛ హరిత విద్యాలయ 5 స్టార్ రేటింగ్‌కు ఎంపికైంది. పాఠశాలలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తూ చేపడుతున్న కార్యక్రమాలకు ఈ గుర్తింపు లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్ తెలిపారు. ఆన్‌లైన్ ప్రశ్నావళి ద్వారా నిర్వహించిన మూల్యాంకనంలో పాఠశాలకు 93 శాతం మార్కులు రావడంతో 5 స్టార్ రేటింగ్‌కు ఎంపికైనట్లు వెల్లడించారు.ఈ ఎంపికలో భాగంగా పాఠశాలలో సురక్షితమైన తాగునీటి సౌకర్యం, వర్షపు నీటి సంరక్షణ, మరుగుదొడ్ల నిర్వహణ, వ్యక్తిగత పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలులో పరిశుభ్రత, పాఠశాల పరిసరాల శుభ్రత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు.అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, కిచెన్ గార్డెన్ ఏర్పాటు, ఎకో క్లబ్ నిర్వహణ, కంపోస్ట్ ఎరువు తయారీ వంటి పర్యావరణహిత కార్యక్రమాలను కూడా మూల్యాంకనం చేశారు.పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించడంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులందరి సమిష్టి కృషి, అంకితభావం వల్లే వరుసగా రెండోసారి 5 స్టార్ రేటింగ్ సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు.ఈ గుర్తింపు పాఠశాల ఉపాధ్యాయులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని, భవిష్యత్తులోనూ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని ప్రధానోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్ తెలిపారు.

## ఇందల్వాయి దుర్గామాత వద్ద

# మహా అన్నదానం...



ఇందల్వాయి,బతుకమ్మ: ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో మీది ఆడకట్టు దుర్గామాత వద్ద గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి సన్నిధిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు బుధవారం నిర్వహించారు, ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన గంగపుత్ర సంఘం సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం గంగపుత్ర కళ్యాణ మండపంలో భక్తులకు మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు, భక్తుల సౌకర్యార్థం ఎలాంటి అసౌకర్యం కలకుండా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగమని గంగారం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రియాజ్, వైస్ చైర్మన్ ముడిగామా సాయిలు, తెలు రాములు, తుమ్మల సత్యం, డిసిసిబి డైరెక్టర్ ఆనంద్, మాజీ ఎంపిటిసి సభ్యులు సుధాకర్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు మారంపల్లి పోచయ్య, కారబర్ పోచయ్య, నాగబోయి గంగాధర్, ముత్యం గంగా ప్రసాద్, శ్యామ్, మోహన్ స్వామి, తదితరులు పాల్గొన్నారు

# పంటలు ఎండిపోకుండా రాత్రి పగలు కరెంట్ సరఫరా చేయాలి

**ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు ఉపేక్షశీచేది లేదు**

**ఐఏఎస్ లను కూడా సస్పెండ్ చేస్తా**

**అధికారులతో సమీక్షా లో సీఎం రేవంత్ రెడ్డి**





హైదరాబాద్, బతుకమ్మ :రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పంటలు ఎండిపోకుండా రేయింబవళ్లు విద్యుత్ సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గ అధికారులను ఆదేశించారు. పంటలు చేతికొచ్చే వరకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వచ్చే 20 రోజులు పంటలకు అత్యంత కీలకమని, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ కొరత కారణంగా రైతులు పంట నష్టపోకూడదని హెచ్చరించారు. వ్యవసాయానికి విద్యుత్ అవసరం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అందుకు అనుగుణంగా సరఫరా పెంచాలని సూచించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్, తాగునీటి సరఫరాపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలవారీగా ప్రస్తుత పరిస్థితులను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సాఫీగా జరిగేలా చూడాలని పలుమార్లు ఆదేశించినా పరిస్థితిలో మార్పు ఎందుకు రావడం లేదని అధికారులను నిలదీశారు. రాబోయే రోజుల్లో విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ ఉత్పత్తిని పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నైనీ, మహానది నుంచి బొగ్గు సరఫరాకు లింకేజీ ఏర్పాట్లు చేసినా యాదాద్రి విద్యుత్ ప్లాంట్‌లో పూర్తి సామర్థ్యం మేరకు ఉత్పత్తి ఎందుకు జరగడం లేదని ఆరా తీశారు. "ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సింది నేను. రైతుల పంటలను కాపాడేందుకు అవసరమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితి మారలేదు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలను సహించేది లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదు" అని ముఖ్యమంత్రి తీవ్రంగా హెచ్చరించారు. అవసరమైతే విద్యుత్ శాఖ స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీ.. సంబంధిత విభాగపు ఐఏఎస్ లను సస్పెండ్ చేస్తానని మండిపడ్డారు. విద్యుత్ అంతరాయాలకు రోజుకో కారణం చెప్పవద్దని హెచ్చరించారు.

### ఎల్‌నినో కోవిడ్ లాంటి విపత్తు.....

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కోవిడ్ తరహా విపత్తుగా పరిగణించి అన్ని ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పుడు సాధారణ సమస్యగా కనిపిస్తున్న పరిస్థితులు ముందస్తు చర్యలు చేపట్టకపోతే తీవ్ర సంక్షోభంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. "ఎల్‌నినో కోవిడ్ లాంటి విపత్తు. ఈ పరిస్థితి ఎప్పటివరకు ఉంటుందో ఎవరికీ తెలియదు. ఇప్పుడు సమస్యగా కనిపిస్తోంది. అప్రమత్తం కాకపోతే సంక్షోభంగా మారుతుంది. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో ఎల్‌నినో ప్రభావాన్ని లోతుగా అంచనా వేయాలి. సమస్యలను అధిగమించేందుకు పరిష్కార మార్గాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలి" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.
ఈ పరిస్థితులు ఎంతకాలం కొనసాగుతాయో చెప్పలేమని, మళ్లీ వానలు వచ్చే వరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాల్సిందేనన్నారు. వచ్చే జూన్ వరకు ప్రతి శాఖ పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. రాబోయే సంక్షోభాన్ని ముందుగానే అంచనా వేసి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

### తాగునీరు, పశుగ్రాసానికి ఇబ్బందులు రావద్దు...

వర్షాభావ పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి సరఫరా సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్మాణ రంగంతో పాటు ఇతర అవసరాలకు మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో (ఎస్టీపీలు) శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో పశువులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

### ప్రతి మండలానికి ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు

ఎల్‌నినో ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి గ్రూప్-1, గ్రూప్-2 స్థాయి అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయా మండలాల్లో వర్షాభావ పరిస్థితులు, విద్యుత్, తాగునీటి సరఫరా, పంటలు, పశుగ్రాసం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించే బాధ్యతలను వారికి అప్పగించాలని సూచించారు. సంబంధిత మండలాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కి నివేదించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామసభలు, కళాజాతలతో ప్రజల్లో అవగాహనఎల్‌నినో ఒక విపత్తని, దీని ప్రభావం, రాబోయే సంక్షోభ పరిస్థి కోసం తులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. దసరా తర్వాత దీపావళి వరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కళాజాతల ద్వారా ప్రజలకు ఎల్‌నినో ప్రభావాన్ని వివరించాలని, నీరు, విద్యుత్ పొదుపుతో పాటు రాబోయే పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలకు ఈ విపత్తు తీవ్రతను వివరించాలని ఆదేశించారు. మళ్లీ వర్షాలు వచ్చే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి గ స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి , సీఎం సలహాదారు కె రామకృష్ణా రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గతో పాటు విద్యుత్, వ్యవసాయం, ఆర్థిక, పంచాయతీ రాజ్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పౌర సరఫరాలు, మున్సిపల్, హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా, భూగర్భ జలాల శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో

# అర్మూర్‌లో రాస్తా రోకో...

## నిరంతర విద్యుత్ సరఫరా కోసం నిరసన





ఆర్మూర్, బతుకమ్మ :భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రైతాంగానికి 24 గంటలు కరెంటు కోసం అంబేద్కర్ చౌరస్తా వద్ద కెనాల్ రాస్తా రోకో నిర్వహించారు. ఈ రాస్తా రోకోలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగం గురించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రుల నిర్లక్ష్యం కారణంగా చేతికొచ్చిన పంటలు ఎండిపోతా ఉన్నాయి అన్నారు. లో వోల్టేజ్ కారణంగా మోటర్లు కాలిపోతూ ఉన్నాయి ఒక్కొక్క మోటర్కు పది నుంచి 12 వేల రూపాయలు ఖర్చవుతున్న రైతులు అప్పులు తీసుకొచ్చి పెడుతూన్నారు అన్నారు. కరెంటు ఇస్తే పండుతాదని విశ్వాసంతో రైతులు తమ పంట పొలాలకు వద్దే ఉండి నీరు అందిస్తామన్నారు. కరెంటు సరియైన సమయానికి రాక ఐదు నుంచి 8 గంటలకంటే మించి ఇవ్వక పోవడం వల్ల ఈ రాష్ట్రంలో రైతాంగం ఆత్మహత్య లు చేసుకునే పరిస్థితి నెల్కొంది అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని పంటనష్టపోయిన రైతులకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రైతాంగానికి నాణ్యమైనటువంటి విద్యుత్ అందించాలని ఈ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజనాన్ని వెంటనే అమలు చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేయడం జరిగింది కరెంట్ ఏడి వచ్చి రైతాంగానికి ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పడంతో రాస్తారోకో విరమించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కే.గంగాధర్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు శేషగిరి లింగం బీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వివేకనంద. చిట్టి భజన పుల్కం వేణు యాదాద్రి భాస్కర్ రాజు ఈశ్వర్ శ్రావణ్ పోచంపాడు శ్రీనివాస్ కలిగుట ప్రశాంత్ ఉదయ గౌడ. తోట నారాయణ. రైతులు పాల్గొన్నారు

## జీసీఈఓ కుషోకాజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా కలెక్టర్..

**జీతం క్లైయిమ్ చేసుకోరాదని ఉత్తర్వులు**

నిజామాబాద్, బతుకమ్మ: నిజామాబాద్ జిల్లా జి సిఇఓ భాగ్యలక్ష్మి కి జిల్లాకలెక్టర్ ఇలా త్రిపాఠి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్సి రికొండ మండలంలోని కేజీబీవీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ వచ్చిన ఫిర్యాదులు,సమగ్ర శిక్ష అభియాన్ కార్యక్రమంలో జరిగిన అవకతవకలకు నేపథ్యంలో షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. సిరికొండ మండలం లో కేజీబీవీ లో పనిచేస్తున్న సిఆర్ టికి గత 11 నెలల నుంచి జీతంఅపినట్లు గుర్తించారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న జి సీఈఓ నిరంతరంక్షేత్రస్థాయి పరిశీలన చేయకపోవడం, సమస్యల న్నింటినీపెండింగ్లో పెట్టి కలెక్టర్ చైర్మన్ అయినప్పటికీ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం లో విఫల మయ్యారు అని తెలిసింది. సమగ్ర శిక్షణలో భాగంగా నిర్వహించే పనులు పెండింగ్లో పెట్టడం, సమగ్ర శిక్షణ లో అవకతవకలకు గలకారణాలు తెలుపుతూ సంజాయిషీ ఇవ్వాలి అని నోటీసులో పేర్కొన్నారు.. అంతేకాకుండా జిల్లాకలెక్టర్ తదుపరి ఆదేశాలు జారీ చేసేంతవరకు జి సి ఈ ఓ తన జీతం కూడా క్లెయిము చేసుకోరాదనిఉత్వర్వులు జారీ చేసినట్లు తెలిసింది.